FORUM FOR GOOD GOVERNANCE
REGISTRATION NO. 653/2009


హైదరాబాదు
14-6-2024

L. No. FGG/Dy.CM/REP/ 83 /2024

శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు
గౌ// ఉపముఖ్యమంత్రి
తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాదు

అయ్యా !

ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ఎటువంటి లాభాపేక్ష లేని ఒక స్వచ్ఛంద సేవా సంస్థ. గత 15 సంవత్సరాలుగా రాష్ట్రంలో సుపరిపాలనకై పనిచేస్తుంది.

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై వెలవరించిన శ్వేతపత్రంలోని విషయాలు మాకు చాలా ఆందోళన కలిగించాయి. గత ప్రభుత్వం చేసిన 6.72 లక్ష కోట్ల రూపాయిల అప్పు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోనికి దించింది. ప్రస్తుతము రాష్ట్ర రెవెన్యూ ఆదాయంలో 34% చేసిన అప్పుల వడ్డీ కట్టడానికే సరిపోతుందంటే సమస్య తీవ్రతను తెలియజేస్తుంది. ఈ విషయంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి మీరు తీసుకుంటున్న చర్యలు అభినందనీయం.

బడ్జెట్ సమతుల్యంగా ఉండాలంటే ఒకవైపు ఆదాయవనరులను పెంచుకుంటూ ఇంకోవైపు దుబార ఖర్చు తగ్గించినా రాష్ట్రం ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడుతుంది. ఈ విషయంలో ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ఈ క్రింది సూచనలు, సలహాలు చేస్తుంది.

1. పాలనా యంత్రాగంలో దుబారా ఖర్చు తగ్గించుట : ప్రస్తుతము రెవెన్యూ ఖర్చులో సుమారు 40% వరకు పాలనా వ్యవహారాలకే ఖర్చు అవుతుది. ఇందులో దుబారా ఖర్చు అరికట్టి 10% వరకు ఖర్చు తగ్గించుకోవచ్చు.

ఎ) ఈ ఆర్థిక సంవత్సరంలో వాహనాలు కొనుగోలు నిలిపివేత

బి) ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వభవనాలు కట్టడం జరుగకూడదు. కులసంఘాల భవనాల వంటివి కూడ ఆపుదల చేయాలి.

సి) రాజకీయ నాయకులు మరియు అధికారులు విదేశీ ప్రయాణాలపై ఆంక్షలు

కంటిన్యూ......2


H. No. 6-1-69, Flat No.204, G.K.R. Mansion, Lakdikapool, Saifabad, Hyderabad – 500004, TS, India
Phone: 040-23230334, E-mail: ffggapindia@gmail.com, Website: www.fggindia.org

డి) ప్రభుత్వం తరపున విందులు, ఫంక్షన్‌లు నిలిపివేయాలి.

2. రైతుభరోసా : రైతుభరోసాలో ఆర్థిక సహాయం 5 ఎకరాలలోపు వారికి మాత్రమే అలాగే ఖాస్తు చేసుకున్న భూములకు మాత్రమే ఇవ్వాలి. పడీతు భూములకు రైతుబంధు నిలిపవేయాలి.

3. దళితబంధు : ఈ కార్యక్రమ ఉద్దేశ్యం బాగున్నను అమలులో లోపం ఉండడంతో సరియైన ఫలితాలు రావడం లేదు. ఈ విషయంపై మా సలహా :

అ) లాభితుల ఎంపిక కలెక్టర్ ద్వార జరగాలి. ఎటువంటి రాజకీయ ఒత్తిడులు ఉండకూడదు.

ఆ) ఎంపిక చేసిన అభ్యర్థులకు తాము ఎంచుకున్న వృత్తిలో తగిన శిక్షణ ఇచ్చి కార్యక్రమాన్ని వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అమలు చేయాలి.

4. బోరుబావులకు ఉచిత కరెంటు : ఉచిత కరెంటు రైతుకు రెండు బోర్ల వరకే పరిమితం చేయాలి. పెద్ద రైతులకు (రెండు కంటే అధికంగా ఉన్న వారికి) విద్యుత్ ఛార్జీలు వసూలు చేయాలి.

5. ఈ ఆర్థిక సంవత్సరంలో భారీ నీటి పారుదల ప్రాజెక్టులకు నిధులు ఆపి వచ్చే ఒకటి రెండు సంవత్సరాలలో ఫలితాలు ఇచ్చే చిన్న మరియు మధ్యతరగతి ప్రాజెక్టులు పూర్తిచేయడానికి నిధులు కేటాయించాలి.

6. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ స్కీములు వచ్చే ఆర్థిక సంవత్సరంలో నుంచి మంజూరు చేయాలి.

7. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రులు, శాసనసభ్యుల జీతభత్యాలలో 10% కోత విధించాలి. అలాగే ఉద్యోగస్థులను కూడ కోరాలి.

8. ఇందిరమ్మ ఇళ్ళు : ఈ కార్యక్రమము ఎంతో అవసరమైనది. అయితే ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున తీసుకోలేము. అందుకొరకై ఒక ఇంటికి అయ్యే ఖర్చులో 50% ప్రభుత్వ గ్రాంటు మిగిలిన 50% బ్యాంకు ద్వార దీర్ఘకాలికలోను మంజూరు చేయాలి.

9. కొత్తగా కార్పోరేషన్లు మరియు వాటికి ఛైర్మన్లు, వారికి కావలసిన సిబ్బంది, వాహనాలు వగైరా వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి తీసుకోవాలి.

భవదీయుడు

యం. పద్మనాభరెడ్డి

అధ్యక్షులు

ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్

THE HANS INDIA

# FGG calls for slew of austerity measures amid soaring State debt

## 34 per cent of the State revenue is being allocated to repay loans amounting to ₹ 6.72 lakh crore

Hans News Service
Hyderabad

WITH 34 per cent of the State revenue being allocated to repay loans amounting to Rs 6.72 lakh crore, the Forum for Good Governance (FGG) has proposed several austerity measures for the government to consider.

The FGG said that it was disturbed by reading the white paper released by the Finance Department of Telangana, which said the previous government borrowed loans to the tune of Rs 6.72 lakh crore, which created tremendous pressure on the finances of the State. The white paper further mentions that 34 per cent of States revenue is going towards the payment of loans. The FGG suggested cutting



- Austerity measures include imposing a ban on the purchase of new vehicles, restricting foreign travel by politicians and bureaucrats
- FGG recommends a voluntary 10 per cent salary reduction for the Chief Minister, Deputy Chief Minister, Ministers, MLAs, MLCs, and MPs

down the administrative expenditure by 10 per cent without affecting the efficiency of working. The suggested austerity measures by the FGG include imposing a ban on the purchase of new vehicles, halting construction projects, including caste-based community halls (Bhavans), restricting foreign travel by politicians and bureaucrats, prohibiting government-hosted events and dinners, reevaluating the Rythu Bharosa (Rythu Bandhu) scheme by capping it to five acres of cultivated land, and addressing the underwhelming implementation of Dalita Bandu in the State.

"The selection of beneficiaries should be done by government agencies without the involvement of politicians; free power for agriculture pump sets should be limited to two bores. Farmers using more pump sets should be charged," FGG secretary M Padmanabha Reddy said.

FGG additionally advocated for budget allocation towards irrigation projects nearing completion within the next one or two years, with major project allocations slated for the next financial year.

They proposed postponing the Kalyana Laxmi and Shaadi Mubarak schemes until the subsequent financial year. Moreover, FGG recommended a voluntary 10 per cent salary reduction for the Chief Minister, Deputy Chief Minister, Ministers, MLAs, MLCs, and MPs, while encouraging other employees to consider similar measures.

# దుబారా ఖర్చులు తగ్గించుకోవాలి

- అప్పుడే ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడతం
- డిప్యూటీ సీఎం భట్టికి ఎఫ్‌జీజీ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి సూచన

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వం దుబారా ఖర్చులను తగ్గించుకోవాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు లెటర్ రాశారు. బడ్జెట్ సమతుల్యంగా ఉండాలంటే ఓ వైపు ఆదాయవనరులను పెంచుకుంటూనే మరోవైపు దుబార ఖర్చులను తగ్గించాలన్నారు. అలా అయితేనే రాష్ట్రం ఆర్థిక సంక్షోభంనుంచి బయటపడుతుందని తెలిపారు. మొత్తం ఆదాయంలో పాలనా వ్యవహారాలకు అవుతన్న ఖర్చు(40%)ను మరింత తగ్గించాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్త వెహికల్స్ కొనుగోలు నిలిపివేయడంతోపాటు ప్రభుత్వ, కులసంఘాల భవనాల నిర్మాణాలు చేపట్టవద్దని సలహా ఇచ్చారు. రాజకీయ నాయకులు, అధికారుల విదేశీ ప్రయాణాలపై ఆంక్షలు విధించాలని ..ప్రభుత్వం తరపున విందులు, ఫంక్షన్లు నిలిపివేయాలని చెప్పారు. రైతుభరోసాను 5 ఎకరాలలోపు వారికి మాత్రమే అందించాలని..పడావు భూములకు రైతుబంధు నిలిపివేయాలని సూచించారు. దళిత బంధుకు ఎంపికైనవారికి వృత్తిలో తగిన శిక్షణ ఇచ్చి కార్యక్రమాన్ని వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అమలు చేయాలని చెప్పారు. ఉచిత కరెంటును రైతుకు రెండు బోర్ల వరకే పరిమితం చేయాలన్నారు. ఒకటి రెండేళ్లలో ఫలితాలు ఇచ్చే చిన్న, మధ్యతరహా ప్రాజెక్టులు పూర్తిచేయడానికి నిధులు కేటాయించాలని తెలిపారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ స్కీములు వచ్చే ఆర్థిక సంవత్సరంలో నుంచి మంజూరు చేయాలని సలహా ఇచ్చారు. సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేల జీతభత్యాలలో 10% కోత విధించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం అయ్యే ఖర్చులో 50% ప్రభుత్వ గ్రాంటు, మిగిలిన 50% బ్యాంకు ద్వారా దీర్ఘకాలిక లోను మంజూరు చేయాలన్నారు. కొత్తగా కార్పోరేషన్లను వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి తీసుకోవాలని పద్మనాభరెడ్డి తన లేఖ ద్వారా ప్రభుత్వానికి సూచించారు.